ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముఖ్యమంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ - అద్దె వాహనములు సమకూర్చిన శైలజ ట్రావెల్స్ కు ఫిబ్రవరి 2019 నెలకు రెండు వాహనములకు అయిన ఖర్చు రూ.1,53,350/- (ఒక లక్ష ఏభై మూడు వేల మూడు వందల ఏభై రూపాయలు) ను మంజూరు చేయుట – జారీ.

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య:633 తేదీ:19-3-2019.

క్రింది వాటిని పరిశీలించండి:-

1. జి.ఓ.ఆర్.టి.సంఖ్య.32, ఆర్థిక (ఎఫ్.ఎం.యు.జిఏడి. 1) శాఖ తేది.4-1-2019.
2. డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి లేఖ సంఖ్య 971/ సి2/డిఓపి/ జిఎడి/అద్దె వాహనములు /2019/03-1, తేది: 13-3-2019.
3. జి.ఓ.ఆర్.టి.సంఖ్య.595, సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ, తేది.18-3-2019

***

ఉత్తర్వు:

పై సూచిక 1 లో ఆర్థిక శాఖ HOA:2052-090-05-130-134 కు రూ.50,00,000/- (ఏభై లక్షల రూపాయలు) అదనపు నిధులు ముఖ్య మంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ లోని అధికారుల అద్దె వాహనముల చెల్లింపుల కొరకు సమకూర్చినది.

2. పై సూచిక 2 లో డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం వారు ముఖ్య మంత్రి గారి కార్యాలయం మరియు సాధారణ పరిపాలన శాఖ లోని అధికారులకు శైలజ ట్రావెల్స్ ఫిబ్రవరి 2019 నెలలో సమకూర్చిన 3 అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.2,26,850/- (రెండు లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల ఏభై రూపాయలు) బిల్లులను పంపిస్తూ వాటికి నగదు జమచేయమని కోరినారు.

3. పై సూచిక 3 లో రూ.2,26,850/- (రెండు లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల ఏభై రూపాయలు) "2052- సెక్రటేరియట్ సాధారణ సర్వీసులు - ఎం హెచ్ -090- సచివాలయం - ఎస్ హెచ్ (05) – మంత్రి వర్యులకు కేటాయించిన వ్యక్తిగత సిబ్బందికి – 130 – ఆఫీస్ ఖర్చులు - 134 – ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకొనుట నుండి మంజూరు చేయుచు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

4. పై సూచిక 3 లో జారీ చేసిన ఉత్తర్వులు మరియు బిల్లులను సాధారణ పరిపాలన (క్లెయిమ్స్) శాఖ కు పంపించగా వారు సాధారణ పరిపాలన (ఎస్.సి.1) శాఖ వారు మంజూరు చేస్తూ జారీ చేసిన అదేశాలను అనుసరించి రూ.1,62,219/- చెల్లించడమైనది. ప్రస్తుతము రూ.1,55,649/- మాత్రమే 2052-090-05-130-134 పద్దు లో మిగిలి ఉన్నవని తెలియచేసినారు.

5. పై పేరా 4 లో వివరించిన పరిస్థితులను అనుసరించి పై సూచిక 3 లో మూడు వాహనములకు మంజూరు చేసిన రూ.2,26,850/- కు బదులుగా రెండు వాహనములు (AP 16 TJ 0009 మరియు AP 16 TH 0001) కు రూ. 1,53,350/- (ఒక లక్ష ఏభై మూడు వేల మూడు వందల ఏభై రూపాయలు) మంజూరు చేయుచు పై సూచిక 3 లో జారీ చేసిన ఉత్తర్వులను పాక్షికముగా సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.

(త్రిప్పిచుడుము)

6. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ వారు పైన మంజూరు చేసిన నగదును సంబంధిత ఏజెన్సీ బ్యాంకు ఖాతాకు జమ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాము.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి
సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ (అసలు బిల్లుల తో)
డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి
ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.
చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఆంజనేయ టవర్స్, ఇబ్రహీంపట్నం, విజయవాడ.
శైలజ ట్రావెల్స్, విజయవాడ

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి).